27న మెగా జాబ్ మేళా

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 14 : జిల్లా కేంద్రంలో ఈనెల 27న నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. సోమవారం కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడారు. 26న నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను 27కు మార్చినట్లు చెప్పారు, 700 కంపెనీలు జాబ్ మేళాకు హాజరవుతున్నాయని అధికారులు, నాయకులు సమన్వయంతో పనిచేస్తూ విజయవంతం చేయాలన్నారు.

గుడుంబా తయారీదారులపై కఠిన చర్యలు

ములుగురూరల్, ఏప్రిల్ 14 : గుడుంబా తయారీ దారులతో పాటు విక్రయదారులు, సరఫరా దారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ డాక్టర్ పీ శబరీశ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోలీస్ శాఖ ద్వారా 2024లో గుడుంబా తయారీ దారులపై 184 కేసులు నమోదు చేసి 216 మందిని అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 62 మందిని అరెస్టు చేశామని తెలిపారు. అంతకు ముందు ఎస్పీ తన కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

రెండు ఇండ్లల్లో చోరీ

వెంకటాపురం(నూగూరు), ఏప్రిల్ 14 : మండల పరిధిలో రెండు ఇండ్లల్లో ఆదివారం దొంగతనాలు జరిగాయి. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పేడు గొల్లగూడెం గ్రామానికి చెందిన నాగేశ్వర్‌రావు రాత్రి ఇంట్లో పడుకున్న సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి ముందు ఉన్న షట్టర్ పగులకొట్టి రూ.40వేల నగదు, సెల్ ఫోన్ ఎత్తుకెళ్లారు. అలాగే, మండల కేంద్రంలోని సాయిబాబా ఆలయ సమీపంలో సంకా హేమసుందర్ ఇంటి తలుపులు పగుల కొట్టి బీరువాలోని కేజీ వెండి, 18 గ్రాముల బంగారం, నగదును చోరీ చేశారు. దీంతో బాధితులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు రెండు ఇండ్లను పరిశీలించి, వివరాలు సేకరించారు.

యువత మత్తుకు దూరంగా ఉండాలి : ఏఎస్పీ

ఏటూరునాగారం, ఏప్రిల్ 14 : యువత మత్తుకు దూరంగా ఉండాలని ఏఎస్పీ శివం ఉపాధ్యాయ పిలుపునిచ్చారు. మండలంలోని రామన్నగూడెంలో సోమవారం డ్రగ్స్, పోక్సో, సైబర్ క్రైం చట్టాలపై యువతకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ డ్రగ్స్‌కు అలవాటు పడి సమస్యలు తెచ్చుకోవద్దన్నారు. అనంతరం స్నీపర్ డాగ్‌తో కిరాణా షాపుల్లో తనిఖీలు చేపట్టారు. సదస్సులో సీఐ శ్రీనివాస్, ఎస్సై తాజుద్దీన్ పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసం గడువు పెంపు

భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 14: రాజీవ్ యువ వికాసం పథకం గడువు ఈనెల 24 వరకు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని ఎస్సీ కార్పొరేషన్ అధికారి రామాచారి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని నిరుద్యోగులు ఆన్‌లైన్, నేరుగా మున్సిపల్, ఎంపీడీవో కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★వరంగల్ హైవే రఘునాథపల్లికి దగ్గరలో 2 లక్షలకే 121 Sq.yds. Plots అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్: 8523041059.
NT-329891

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

భూపాలపల్లిలో అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

కృష్ణకాలనీ : నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్ధు

ములుగులో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న అదనపు కలెక్టర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్, అధికారులు

భూపాలపల్లి రూరల్ : అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో మాట్లాడుతున్న ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రామచంద్రారావు

రాజ్యాంగ నిర్మాతకు ఘన నివాళి

- పండుగలా అంబేద్కర్ జయంతి
- ములుగు, జయశంకర్ జిల్లాల్లో వేడుకలు
- హాజరైన ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజా సంఘాల నేతలు

గోవిందరావుపేట : అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

భూపాలపల్లి రూరల్/ తాడ్వాయి/ వాజేడు/ కృష్ణకాలనీ/ గణపురం/ కాటారం/ మహదేవపూర్(కాళేశ్వరం)/ టేకుమట్ల/ పలిమెల/ మల్హార్/ వెంకటాపురం(నూగూరు)/ గోవిందరావుపేట/ మంగపేట /ఏటూరునాగారం/వెంకటాపూర్/ మొగుళ్లపల్లి/ ములుగు రూరల్, ఏప్రిల్ 14 : భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను సోమవారం ములుగు జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటాలు, విగ్రహాలకు ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ ప్రజా సంఘాలు, కుల సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ బహుజన పేద వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేశారన్నారు. ఆయన రాసిన రాజ్యాంగం వల్లే నేడు దళిత, గిరిజన, బీసీ, మైనార్టీలు ఉన్నత స్థానంలో ఉన్నారని, అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. భూపాలపల్లి జిల్లా కోర్టులో న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రామచంద్రారావు అంబేద్కర్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసాచారి, కార్యదర్శి శ్రావణ్ రావు, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కంప అక్షయ, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ప్రియాంక, స్పెషల్ పీపీ విష్ణువర్ధన్‌రావు పాల్గొన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏఎస్పీ బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్ రాజ్యాంగ నిర్మాతకు నివాళులర్పించారు. డీఎస్పీ సంపత్ రావు, ఇన్‌స్పెక్టర్లు వెంకటేశ్వరరావు, నరేశ్, కిరణ్, నగేశ్, రత్నం, ఎస్సైలు హాజరయ్యారు. తాడ్వాయి మండలంలో తహసీల్దార్ సురేశ్‌బాబు, కాటాపురంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు గంగెల్లి విజయ్ వేడుకల్లో పాల్గొన్నారు. వాజేడు మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఎంఈవో తేజావత్ వెంకటేశ్వర్ రావు, పీహెచ్‌సీలో వైద్యాధికారి అల్లి మధుకర్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చెన్నం స్వామి మాదిగ పాల్గొన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో నిర్వహించిన వేడుకలకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కలెక్టర్ రాహుల్‌శర్మ హాజరై పంచశీల, నీలిరంగు జెండాలను ఆవిష్కరించి, అంబేద్కర్ విగ్రహానికి భారీ గజమాల వేసి నివాళులర్పించారు. అడిషనల్ ఎస్పీ బోనాల కిషన్, ఆర్డీవో ఎన్ రవి, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి సునీత, డీఎస్పీ సంపత్‌రావు, సీఐ నరేశ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, పీసీసీ సభ్యుడు చల్లూరి మధు, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు భద్రయ్య పాల్గొన్నారు. అలాగే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పార్టీ అర్బన్ అధ్యక్షుడు కటకం జనార్దన్, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సెగ్గం వెంకటరాణి సిద్ధు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అర్బన్ యూత్ ప్రెసిడెంట్ బుర్ర రాజు గౌడ్, మున్సిపల్ మాజీ ఫ్లోర్ లీడర్ నూనె రాజు, పార్టీ అర్బన్ ప్రధాన కార్యదర్శి బేబీ చారి, జిల్లా నాయకులు సెగ్గం సిద్ధు, గండ్ర యువసేన నాయకులు శ్రీకాంత్ పటేల్, యూత్ నాయకులు శ్రీరామ్, భాస్కర్ పాల్గొన్నారు. సింగరేణి ఆధ్వర్యంలో అంబేద్కర్ క్రీడా మైదానంలో నిర్వహించిన వేడుకలకు ఏరియా జీఎం ఏనుగు రాజేశ్వర్‌రెడ్డి సింగరేణి పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు, సింగరేణి క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. రెడ్డి కాలనీలో తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీశ్‌రెడ్డి జాగృతి నాయకులతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. టీజేఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చీకటి గణేశ్, నాయకులు బద్దెల వంశీ, రాజ్‌కుమార్, వినయ్, వర్మ, లోహిత్, బన్నీ, శ్రీరామ్, అభీనాశ్‌రెడ్డి పాల్గొన్నారు. కేటీపీపీలో సీఈ శ్రీ ప్రకాశ్, గణపురం మండలకేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు శనిగరపు రాజేందర్, చెల్పూర్‌లో అధికారులు ప్రజాప్రతినిధులు, వీరయ్యపల్లిలో యూత్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చెల్పూర్ ప్రత్యేకాధికారి పశు వైద్యాధికారి బాలకృష్ణ, భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, చెల్పూర్ సొసైటీ వైస్ చైర్మన్ కావటి రవీందర్, మాజీ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన్‌రావు పాల్గొన్నారు. కాటారం మండలంలో నిర్వహించిన వేడుకలకు డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారి నరేశ్, తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో బాబు, పలు పార్టీల, సంఘాల నాయకులు హాజరయ్యారు. మహదేవపూర్ మండలంలో ఎమార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేశ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.. బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీతాబాయి, బీఆర్ఎస్ నాయకులు అన్కారీ ప్రకాశ్ పాల్గొన్నారు. టేకుమట్ల మండలంలో నిర్వహించిన వేడుకలకు బీఆర్ఎస్ కార్మిక శాఖ మండల అధ్యక్షుడు నేరేళ్ల రామకృష్ణాగౌడ్, పార్టీ మండల అధ్యక్షుడు సట్ల రవి, మాజీ ఎంపీపీ మల్లారెడ్డి, బండెల నరేశ్, ఆది రఘు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్, బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు పొన్నం భిక్షపతిగౌడ్ తదితరులు హాజరయ్యారు. మల్హార్ మండలంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేసారపు నరేశ్ మాదిగ, మండల ప్రధాన కార్యదర్శి తాండ్ర దినేశ్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తాండ్ర మల్లేశ్ మాదిగ వేడుకల్లో పాల్గొన్నారు. గోవిందరావుపేట మండలకేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లకావత్ నర్సింహనాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు హాజరై అంబేద్కర్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సూడి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ తుమ్మల హరిబాబు, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గోవింద్‌నాయక్ హాజరయ్యారు. మంగపేట మండలంలో మండల ప్రధాన కార్యదర్శి బాసారి కాని హరికృష్ణ, ఎస్సైలు సూరి, సురేశ్, పీఏసీఎస్ చైర్మన్ తోట రమేశ్, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, చెట్టుపెల్లి వెంకటేశ్వర్లు, సలహాదారులు జయరాంరెడ్డి, జగన్ మోహనరెడ్డి వేడుకల్లో పాల్గొన్నారు. ఏటూరునాగారం గ్రామ పంచాయతీ సమీపంలోని భీం విగ్రహానికి పూల మాలలు సమర్పించి ఆయన ఆశయాలు, సేవలను కొనియాడారు. ఐటీడీఏలో నిర్వహించిన వేడుకల్లో ఏవో రాజ్‌కుమార్, ఏసీఎంవో రవీందర్ పాల్గొన్నారు. తుడుందెబ్బ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర అధ్యక్షుడు అరుణ్‌కుమార్, విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొప్పుల రవి పాల్గొన్నారు. ములుగు జిల్లా కేంద్రంతో పాటు ములుగు, మల్లంపల్లి మండలాల్లో వేడుకలు నిర్వహించారు. కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ సంపత్ రావు అధ్యక్షతన అధికారికంగా జరిగిన వేడుకలకు గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవిచందర్ హాజరై దళిత సంఘాల నాయకులతో కలిసి అంబేద్కర్‌కు చిత్రపటానికి పూలమాలల వేశారు. అంతకు ముందు బస్టాండ్ ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్‌రావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బలరాంతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా, కుల సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కలెక్టరేట్‌లో జరిగిన వేడుకల్లో ఎస్సీ కార్పొరేషన్ డీఈ తుల రవి, లక్ష్మణ్, డీసీవో సర్దార్‌సింగ్, కలెక్టరేట్ ఏవో రాజ్‌కుమార్, డీపీవో దేవరాజు, ఎంపీడీవో రామకృష్ణ, జేఏసీ అధ్యక్షుడు ముంజాల భిక్షపతి, ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ సభ్యుడు జన్ను రవి, చుంచు రవి, మహేశ్ నాయక్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు నక్క భిక్షపతి తదితరులు పాల్గొన్నారు. మొగుళ్లపల్లి మండలకేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు మంగళపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ఎస్సై అశోక్, చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహ్మద్ రఫీ, మాజీ సర్పంచ్ మోటి ధర్మారావు, కాంగ్రెస్ జిల్లా నాయకుడు తక్కళ్లపల్లి రాజు, బీజేపీ భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ మోరే రవీందర్‌రెడ్డి, వేములపల్లిలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బెల్లంకొండ శ్యాంసుందర్‌రెడ్డి పాల్గొన్నారు.

హార్వెస్టర్ ఢీకొని మహిళా కూలి మృతి

మరో మహిళకు గాయాలు

కనకమ్మ(ఫైల్)

టేకుమట్ల, ఏప్రిల్ 14 : మండలంలోని వెంకట్రావుపల్లి తాటివనం వద్ద సోమవారం సాయంత్రం 4 గంటలకు హార్వెస్టర్ ఢీకొని మహిళా కూలి దాసరి కనకమ్మ (55) మృతి చెందింగా మరో మహిళ రాగుల వసంతకు కాలు విరిగి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆమెను స్థానికులు చిట్యాల ఆసుపత్రికి తరలించారు. తోటి కూలీల కథనం ప్రకారం.. పెద్దపెల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం మొట్లపల్లి గ్రామానికి చెందిన మహిళా కూలీలు, ఆటోలో టేకుమట్ల మండలం వెంకట్రావుపల్లిలో మేల్ ఫిమేల్ వరిలో బెరుకులు ఏరేందుకు పనికి వెళ్తున్నారు. కూలీల ఆటో ముందు హార్వెస్టర్ వెళ్తుండగా, వెంకట్రావుపల్లె నుంచి బస్సు ఎదురుగా రావడంతో హార్వెస్టర్‌ను డ్రైవర్ వెనక్కు తీస్తున్నాడు. వెనుకాలే ఉన్న ఆటోను గమనించకుండా అలానే వస్తుండగా అందులో ఉన్న మహిళలు కేకలు వేస్తూ ఇద్దరు మహిళలు ఆటోలోంచి దిగారు. ఈ క్రమంలో హార్వెస్టర్ వారిపై నుంచి ఎక్కింది. ఈ ప్రమాదంలో దాసరి కనకమ్మ మృతిచెందగా రాగుల వసంతకు తీవ్ర గాయాలయ్యాయి. డ్రైవర్ ఆటోను వెంటనే వెనక్కి తీసుకెళ్లడంతో మిగతా మహిళలు సురక్షితంగా బయటపడ్డారు. హార్వెస్టర్ డ్రైవర్ పరారీలో ఉన్నట్లు స్థానికులు తెలిపారు. కాగా, హార్వెస్టర్ కుందనపల్లి గ్రామానికి చెందిన జంగాపల్లి రమేశ్‌దిగా గుర్తించారు. సంఘటనా స్థలానికి టేకుమట్ల, కాల్వ శ్రీరాంపూర్ పోలీసులు చేరుకొని వివరాలు సేకరించి మృతదేహాన్ని చిట్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

చేపల వేటకు వెళ్లి చెరువులో మునిగి రైతు..

మంగపేట ఏప్రిల్14 : చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో మునిగి ఓ ఆదివాసీ గిరిజన రైతు మృతిచెందిన ఘటన బుచ్చంపేట పంచాయతీ పరిధి జబ్బోనిగూడెంలో జరిగింది. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. జబ్బోనిగూడేనికి చెందిన కొప్పుల నారాయణ వ్యవసాయ పనులు లేని సమయంలో సమీపంలోని చెరుపల్లి పెద్ద చెరువులోకి చేపల వేటకు వెళ్తుంటాడు. ఎప్పటిలాగే ఆదివారం సాయంత్రం వలతో చేపల కోసం చెరువులోకి వెళ్లాడు. వల వేసే క్రమంలో అదుపుతప్పి నీటిలో మునిగిపోయాడు. ఈత రాకపోవడంతో ఊపిరాడక మృతి చెందాడు. అయితే, రాత్రి వరకూ నారాయణ ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పొలం వైపు, ఇతర ప్రదేశాల్లో వెతికినా కనబడలేదు. ఉదయాన్నే చెరువు ప్రదేశంలో వెదకగా నీటిలో చనిపోయి కనిపించాడు. స్థానికుల సహకారంతో మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుడికి భార్య, ఇద్దరు కొడుకులు, ఓ కూతురు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కుక్కల దాడిలో 30 గొర్రెలు మృతి

మంగపేట, ఏప్రిల్14 : మండలంలోని కమలాపురానికి చెందిన మటన్ సెంటర్ యజమాని దండేట్కార్ రామోజీకి చెందిన 30 గొర్రెలు కుక్కల దాడిలో మృతి చెందాయి. రామోజీ రోజు మాదిరిగానే మేతకు పోయి వచ్చిన తన గొర్రెల మందను ఆదివారం సాయంత్రం దొడ్డిలో తోలాడు. అర్ధరాత్రి గొర్రెల మందపై కుక్కల గుంపు విచక్షణా రహితంగా దాడి చేయగా రూ.3లక్షల విలువైన 30 గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి. నష్టపోయిన తనను ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరాడు.

యత్నారం అడవుల్లో ఎలుగు బంటి కళేబరం

మహాముత్తారం, ఏప్రిల్ 14 : మండలంలోని యత్నారం అడవుల్లో ఎలుగుబంటి కళేబరం ఉన్నట్లు గ్రామస్తులు ఫారెస్ట్ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఆదివారం వేటగాళ్లు విద్యుత్ తీగలు అమర్చి ఎలుగుబంటిని హతమార్చి, దాని మాంసం, గోర్లు తీసుకెళ్లి కళేబరాన్ని వదిలేసి వెళ్లారు. అయితే, ఈ విషయం బయటకు పొక్కకుండా ఫారెస్టు అధికారులు జాగ్రత్త పడినట్లు తెలిసింది. దీనిపై పెగడపల్లి ఎఫ్ఆర్‌వోను వివరణ కోరగా యత్నారం-సింగంపల్లి గ్రామాల మధ్య కొండెంగుల వాగు నార్త్ ఏరియాలో ఎలుగుబంటి కళేబరం గుర్తించామని, అది విద్యుత్ తీగలతోనా, లేక సహజంగా చనిపోయిందా? అని విచారణ చేస్తున్నామని చెప్పారు. మంగళవారం వరకు పూర్తి సమాచారం ఇస్తామని ఆయన వివరించారు.

రైతులకు పంట నష్ట పరిహారం చెల్లించాలి

బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహారావు

ఏటూరునాగారం : వరిని పరిశీలిస్తున్న లక్ష్మీనర్సింహారావు

ఏటూరునాగారం, ఏప్రిల్ 14 : వడగండ్ల వర్షానికి పంట నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని, ప్రభుత్వం తక్షణమే నష్ట పరిహారం అందించాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మీ నర్సింహారావు డిమాండ్ చేశారు. మండలంలో పలు ప్రాంతాల్లో జరిగిన పంట నష్టాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. రైతులకు ఎకరాకు రూ.30వేల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం వ్యవసాయ శాఖ అధికారి వేణుగోపాల్‌ను కలిసి విన్నవించారు. అలాగే, డిగ్రీ కళాశాల మీదుగా ప్రభుత్వ వైద్యశాలకు వరకు ఇటీవల నిర్మించిన సీసీ రోడ్డు పనులను పరిశీలించారు. ఆయన వెంట నాయకులు ఖాజాపాషా, తుమ్మ మల్లారెడ్డి, పోరిక గోవింద్ నాయక్, తాడూరి రఘు, జాడి భోజారావు, తక్కలపల్లి మోహన్, కమ్మరి చంద్రబాబు, మాజీ జడ్పీటీసీ తుమ్మల హరిబాబు, రైతులు హుస్సేన్, బాలయ్య, ముత్తయ్య, హరిబాబు, ఇస్మాయిల్, అజార్, బండి లక్ష్మి, వెంకట్రావు పాల్గొన్నారు.

నర్సింహారావు కుటుంబానికి న్యాయం చేయాలి

మంగపేట/ములుగురూరల్ : మంగపేట మండలం మొట్లగూడెంకు చెందిన యాలం నర్సింహారావు కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి, ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీ నర్సింహారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణతో కలిసి ఆయన మొట్లగూడెంలో నర్సింహారావు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని ఓదార్చి అండగా ఉంటామన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మీనారాయణ, పీఏసీఎస్ చైర్మన్ తోట రమేశ్, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, జిల్లా నాయకులు తాటి కృష్ణ, కూర్బన్ ఆలీ, తుమ్మల హరిబాబు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, చిట్టిమల్ల సమ్మయ్య, కర్రి శ్యాంబాబు, శ్రీనివాస్ చారి, నరేందర్, వై శ్రీనివాస్‌రావు, లక్ష్మణ్‌రావు, శ్రీనివాస్, పూసల నర్సింహారావు, నిమ్మగడ్డ ప్రవీణ్, శ్రీను, నాగేందర్, మీడియా వారియర్స్ గుడివాడ శ్రీహరి, పూజారి సతీశ్, మునిగల నరేశ్ పాల్గొన్నారు. అలాగే, ములుగు జిల్లా కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఓరుగంటి మొగిలి శనివారం అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకుల మర్రి లక్ష్మణ్‌రావు పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట నాయకులు పోరిక గోవింద్‌నాయక్, రమేశ్‌రెడ్డి, పాలెపు శ్రీను, కాకి పురుషోత్తం, కోగిల మహేశ్, చెన్న విజయ్, గజ్జి నగేశ్, ముడుతనపల్లి మోహన్ ఉన్నారు.

ఓసీ-3తో ఇబ్బందులు పడుతున్నాం

గణపురం, ఏప్రిల్ 14 : సింగరేణి ఓసీ-3తో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, తమ గ్రామాన్ని తరలించి పునరావాస ప్యాకేజీ కల్పించాలని శుక్రవారం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి పరశురాంపల్లి గ్రామస్తులు వినతి పత్రం అందించారు. పంట పొలాలు తీసుకొని గ్రామాన్ని తీసుకోకపోవడంతో ఉపాధి లేక పస్తులు ఉంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఓసీ-3 వల్ల వచ్చే దుమ్ము దూళితో అనారోగ్య పాలవుతున్నామన్నారు. వెంటనే తమ గ్రామాన్ని పూర్తిగా తీసుకొని పునరావాస ప్యాకేజీ కల్పించేలా చూడాలని కోరారు.

బిల్టును పునరుద్ధరించాలి

మంగపేట ఏప్రిల్14: అధికారంలోకి వస్తే కమలాపురం బిల్టు పరిశ్రమను పునరుద్ధరిస్తామన్న కాంగ్రెస్ తీరా అధికారంలోకి వచ్చాక ఆ దిశగా చర్యలు చేపట్టలేదని, చివరకు ఫ్యాక్టరీకి చెందిన సామగ్రి మొత్తం తరలిపోయిందని మానవహక్కుల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బదావత్ రాజు అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏటూరునాగారం ఐటీడీఏ నుంచి కమలాపురం అంబేద్కర్ సెంటర్ దాకా మానవహక్కుల వేదిక ఆధ్వర్యంలో కార్మికులు పాద యాత్ర చేపట్టారు. కర్మాగారాన్ని పునఃప్రారంభించి, కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పొద్దునూరు యాదగిరి, దిలీప్, హనుమాన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

చిట్యాల : పోస్టర్ ఆవిష్కరిస్తున్న అల్లం రవీందర్, గొర్రె సాగర్

చిట్యాల/మహదేవపూర్, ఏప్రిల్ 14 : హనుమకొండలో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని పార్టీ చిట్యాల మండల అధ్యక్షుడు అల్లం రవీందర్ పిలుపునిచ్చారు. సోమవారం ఆయన మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్‌రెడ్డితో కలిసి రజతోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరించారు. రాబోయే ఏ ఎన్నికైనా బీఆర్ఎస్ ఘన విజయం సాధించడం ఖాయమన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సభను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పిట్ట సురేశ్, మండల ప్రధాన కార్యదర్శులు మడికొండ రవీందర్‌రావు, ఏరుకొండ రాజేందర్, మండల నాయకులు బైరం భద్రయ్య, పాంద్రాల వీరస్వామి, దామెర రాజు, మేడిపల్లి శ్రీనివాస్, వల్లకొండ లింగారెడ్డి, చిదిరాల సరోజన, వినవంక శ్రీదేవి, ముల్కోజు ప్రవీణ్, సిద్ధోజు శ్రీకాంతాచారి, కైరిక రాజు, గుండు నగేశ్